RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

సంపుటి - 1 సంచిక - 300 బుధవారం 27 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -7 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



2లో

డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజనీర్ల వెల్లడి

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



## భారత రాజ్యాంగం

# ప్రజాస్వామ్య దీపిక

- 'దేశమే ముందు' సెంటిమెంట్ భారత రాజ్యాంగాన్ని చిరస్థాయి చేస్తుంది
- రాజ్యాంగం 'నిరంతరం పారే ఏరు': ప్రధాని మోడీ అభిభాషణ
- సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం

న్యూఢిల్లీ,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం రాజ్యాంగాన్ని 'సజీవ ఏరు'గా శ్లాఘించారు. భారత్ పరివర్తన సమయంలో ముందుకు సాగుతున్నప్పుడు అది 'మార్గదర్శక కిరణం'గా ఉపకరించిందని ప్రధాని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామిక దీపిక అని అభివర్ణించారు. సుప్రీం కోర్టులో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ప్రసంగించిన మోడీ ముంబయి ఉగ్ర దాడి హతులకు నివాళి అర్పించారు. దేశ భద్రతను సవాల్ చేసే ఉగ్ర మూకలు అన్నిటికీ గట్టి గుణపాఠం చెప్పాలన్న దేశం కృతనిశ్చయాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభలో రాజేంద్ర ప్రసాద్ ముగింపు ఉపన్యాసంలో వాడిన మాటలను మోడీ గుర్తు చేస్తూ, స్వప్రయోజనాలకు మించి దేశ ప్రయోజనాలను కాపాడు నిజాయతీ వ్యక్తుల బృందం కన్నా భారత్‌కు ఏదీ అక్కరలేదని అన్నారు. మిగతాది 2లో...

# కులగణనతోనే

తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.

# ఆర్థిక, సామాజిక న్యాయం

**రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం**

**ఏఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం**



న్యూఢిల్లీ,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరపున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. మిగతా 2లో.




## ఏపీ సహా 4 రాష్ట్రాల్లో రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు...

**ఖాళీలకు డిసెంబరు 20న పోలింగ్**

**అదే రోజున ఓట్ల లెక్కింపు**

న్యూఢిల్లీ,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): ఏపీ సహా నాలుగు రాష్ట్రాల్లో 6 రాజ్యసభ ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ, ఒడిశా, బెంగాల్, హర్యానా రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు సంబంధించిన షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం నేడు విడుదల చేసింది. రాజ్యసభ ఉప ఎన్నికలకు డిసెంబరు 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు డిసెంబరు 10. డిసెంబరు 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబరు 13 తుది గడువు అని షెడ్యూల్ లో పేర్కొన్నారు.



## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

- రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి అన్నట్లుగా ఉంది
- కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు
- దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్: నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ వర్గం కూడా సంతోషంగా లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రైతులు, నేతన్నలు, ఆటో డ్రైవర్లు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు, గురుకులాల్లో విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయి మారిందని మండిపడ్డారు. కేవలం ఏడాది పాలనలో ప్రజలతో ఇన్ని తిట్లు తిన్న పాలకులు గతంలో ఎవ్వరూ లేరని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ శ్రేణులను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ నెల 29 నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి సంబంధించి హైదరాబాద్ జిల్లా సన్నాహాక సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. మిగతాది 2లో...

## బాపూ ఘాట్ అభివృద్ధికి 222.27 ఎకరాలు బదిలీ చేయండి

**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి విజ్ఞప్తి**

- దానికి అవసరమైన 222 ఎకరాల రక్షణశాఖ భూములు బదిలీ చేయండి
- కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): హైదరాబాద్‌లో ఈసా, మూసీ నదుల సంగమ స్థలంలోని బాపూ ఘాట్ అభివృద్ధికి రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మహాత్మా గాంధీ చితాభస్మాన్ని కలిపిన చోట ఏర్పాటు చేసిన బాపూ ఘాట్ ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటే కేంద్రంగా తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం కలిశారు.బాపూ ఘాట్ వద్ద గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం (మెడిటేషన్ విలేజ్), చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్ ఘాట్లు, శాంతి విగ్రహం (స్టాట్యూ ఆఫ్ పీస్), మ్యూజియంలతో గాంధీ సరోవర్ ప్రాజెక్టును చేపట్టనున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఇందుకోసం రక్షణ శాఖ భూమిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.సీఎం కేంద్ర మంత్రులను కలిసిన కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, డాక్టర్ కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



న్యూఢిల్లీ,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశమయ్యారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మిగతాది 6లో...



## ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ కాలువ ధ్వంసమైతే నేనేం చేయాలి?

**- ఇది ఇరిగేషన్ అధికారి ఇఇ సమాధానం** 2లో.

# ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి

## - రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.





మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి, రైతులకు వెంట వెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్నరకం ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులతో సమీక్షించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం వస్తుంది, ఇంకా ఎంత ధాన్యం రావలసి ఉన్నది అనే నివేదికలు అందజేయాలన్నారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రవాణా చేసే విధంగా తగినన్ని లారీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ధాన్యానికి త్వరితగతిన ట్యాగింగ్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒకేసారి ధాన్యం అధిక మొత్తంలో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవింద రాజన్, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి నీరజ, ఆర్డీవోలు ఉమారాణి, సత్యపాల్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య దీపిక

(మొదటి పేజి తరువాయి)

"దేశమే ముందు' అన్న సెంటిమెంట్ రానున్న శతాబ్దాలకు రాజ్యాంగాన్ని సజీవంగా నిలుపుతుంది' అని ఆయన సూచించారు. రాజ్యాంగాన్ని ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో అమలుపరచినట్లు, అక్కడ మొదటిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు మోడీ తెలియజేశారు. 'భారత్ ఆకాంక్షలు, భారత్ కలలు కాలం గడిచే కొద్దీ కొత్త పుంతలు తొక్కుతాయని మన రాజ్యాంగ నిర్మాతలకు తెలుసు. స్వతంత్ర భారత్, ప్రజల అవసరాలు మారుతాయని, సవాళ్లు మారతాయని వారికి తెలుసు. దానిని సజీవ, నిరంతరం పారే ఏరుగా చేశారు' అని మోడీ చెప్పారు.

ప్రభుత్వంలోని ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యతను పాటించడం ద్వారా తనకు రాజ్యాంగం నిర్దేశించిన పాత్రను గౌరవించాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సంజీవ్ ఖన్నా మంగళవారం ఉద్బోధించారు. దేశ రాజధానిలో 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సిజెఐ ప్రసంగిస్తూ, ప్రభుత్వంలోని ప్రతి విభాగం స్వ తంత్ర కక్షలో తిరిగి ఉపగ్రహం కాదని, సంబంధిత వ్యవ స్థ అని పేర్కొన్నారు. 'రూపకల్పన ద్వారా రాజ్యాంగం ఎన్నికల చట్టాల లోటుపాట్ల నుంచి న్యాయవ్యవస్థకు రక్షణ కల్పిస్తున్నది. ఇది నిర్ణయాలు దురుద్దేశాల రహితంగా, నిష్పక్షపాతంగా, రాజ్యాంగం, చట్టాల మార్గదర్శకత్వంలో సాగేలా చూస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంలో ప్రతి శాఖ స్వతంత్ర కక్షలోని ఉపగ్రహం కాకుండా, ప్రత్యేకతతో పని చేసే సంబంధిత వ్యవస్థ. ప్రతి విభాగం అంతర్ వ్యవస్థ సమతౌల్యత పాటిస్తూ రాజ్యాంగం తనకు నిర్దేశించిన విశిష్ట పాత్రను గౌరవించాలి. న్యాయవ్యవస్థ స్వతంత్రత ఒక ఎత్తైన గోడ వలె కాకుండా ఒక ఉత్ప్రేరకంగా పని చేస్తుంది' అని సిజెఐ అన్నారు. భారతీయ న్యాయస్థానాల్లో నమోదు అవుతున్న కేసుల సంఖ్య 'బాగా అధికంగా' ఉంటున్నాయని, ఈ ఏడాదిలోనే న్యాయవ్యవస్థ జిల్లా కోర్టుల్లో 208 వేల కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో దాదాపు 16.6 లక్షల కేసులు, సుప్రీం కోర్టుల 54 వేల కేసులు వచ్చాయని ఖన్నా తెలియజేశారు. అందువల్ల జిల్లా కోర్టుల్లో 4.54 కోట్లకు పైగా కేసులు, హైకోర్టుల్లో 61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉండడం ఆశ్చర్యకరం కాదని ఆయన చెప్పారు. గడచిన సంవత్సరంలోనే మన జిల్లా కోర్టులు 20 లక్షలకు పైగా క్రిమినల్ కేసులు, 8 లక్షలకు పైగా సివిల్ కేసులను పరిష్కరించాయని ఆయన తెలిపారు. ఇక సుప్రీం కోర్టులో కేసుల పరిష్కారం రేటు 95 శాతం నుంచి 97 శాతానికి పెరిగిందని సిజెఐ వెల్లడించారు. ఈసదస్సులో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శించిన కేంద్ర బృందం













వర్దన్నపేట/నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త )గ్రామాల సందర్శనలో భాగంగా కేంద్ర బృందం మొదట వర్ధన్నపేట పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించారు. మంగళవారం గ్రామాల సందర్శన లో భాగంగా కేంద్ర బృందం వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా 75 వ రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీఓ వెంకటరమణ కేంద్ర బృందం,కార్యాలయ అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠికను చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చేరుకొన్న కేంద్ర బృందం అక్కడి నర్సరీ, గ్రామపంచాయతీ కార్యాలయంను సందర్శించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి వెంకటరమణ,ఎంపిఓఏ ధనలక్ష్మి,పంచాయతీ కార్యదర్శిలు ఏ.రామారావు, పి.మురళీకృష్ణ,రాజు, ఈసిలు పాల్గొన్నారు.

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

(మొదటి పేజి తరువాయి)

సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేస్తోందని ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గుణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డిజైన్ లేకుండానే సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాకు నిర్మాణం

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్ల వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): సుందిళ్ల బ్యారేజీలోని 2ఏ బ్లాకును డిజైన్ లేకుండానే నిర్మాణం ప్రారంభించినట్టు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇంజినీర్లు తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ముందు మంగళవారం 16 మంది క్షేత్రస్థాయి ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. గతంలో వారు దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నాణ్యతకు సంబంధించిన అంశాలపై డీఈ, ఏఈఈలను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు.రెండో బ్లాక్‌ను పరిగణనలోకి తీసుకొని సుందిళ్ల బ్యారేజీ 2ఏ బ్లాక్ నిర్మాణాన్ని డిజైన్ లేకుండానే ప్రారంభించినట్టు ఇంజినీర్లు తెలిపారు. అప్పటి చీఫ్ ఇంజినీర్ ఆదేశాల మేరకు పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు. డిజైన్లు లేకుండా పనులు ఎలా చేపడతారని జస్టిస్ పీసీ ఘోష్ ఆక్షేపించారు. కొందరు ఇంజినీర్ల సమాధానాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషన్ ఛైర్మన్.. తప్పుదోవ పట్టించవద్దని స్పష్టం చేశారు. అఫిడవిట్‌లో ఒక సమాచారం, విచారణలో మరొక సమాచారం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ విచారణలో ప్రమాణం చేసి అబద్ధం ఎలా చెబుతారని మండిపడ్డారు. అలా చేస్తే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పనులకు సంబంధించిన ప్లేస్మెంట్ రిజిస్టర్లు, మెజర్మెంట్ బుక్స్ పై ఇంజనీర్ల సంతకాలు తీసుకొన్న కమిషన్ వాటిని స్వాధీనం చేసుకొంది. బుధవారం మరో 18 మంది ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది.

# ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ కాలువ ధ్వంసమైతే నేనేం చేయాలి?

- మొరం తవ్వకాలపై ఇప్పటికే కలెక్టర్ వివరణ కోరారు
- రిపోర్ట్ తయారుచేసి వారికి అందజేయాలి
- అదే పనిలో తలనొప్పి వస్తుంది
- సెలవు పెట్టి వెళదాం అనుకుంటే
- పై అధికారి ఒప్పుకోవడం లేదు
- చాలా టఫ్ ప్రాంతాల్లో పని చేశాను
- అనుభవం మొత్తంలో ఇలా బాధ పడింది లేదు
- ఇది ఇరిగేషన్ అధికారి ఇఇ సమాధానం



వరంగల్ ఇరిగేషన్ కార్యాలయం

వరంగల్, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): సంగెం మండల పరిధిలోని శాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ కాలువ వద్ద మరో తవ్వకాలు చేస్తున్నారు. టెక్స్ టైల్ పార్కు వద్దకు తరలిస్తున్నామని చెబుతూ వెంచర్లకు తరలిస్తూ అమ్మకాలు చేస్తున్నారని, రాత్రింబవళ్లు 24 గంటల పాటు మొరం తరలిస్తూనే ఉన్నారని స్థానికుల ఆరోపణల ప్రకారం వార్త కథనాలు ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఇట్టి విషయమై మంగళవారం వరంగల్ జిల్లా ఇరిగేషన్ శాఖ ఇఇ అధికారిని వివరణ కోరగా చాలా నీరసంగా మాట్లాడుతున్నారు. తల 30 సంవత్సరాల అనుభవంలో ఎప్పుడూ ఇలాంటి సమస్య తలెత్తిన సందర్భాల్లో లేవంటున్నారు. మొరం పంచాయతీ చాలా తలనొప్పిగా మారిందని అంటున్నారు. ఇట్టి విషయమే ప్రచురితమైన వార్త కథనాలకు అనుగుణంగా వరంగల్ జిల్లా కలెక్టర్ వివరణ కోరినట్లు తెలిపారు. ఎక్కడ మొరం ఎవరు తరలిస్తున్నారు? ఎక్కడికి తరలిస్తున్నారు? ఇలాంటి పనుల వల్ల మెయిన్ కెనాల్ కాలువ ధ్వంసం అయిందని చెబుతున్నారు కదా! నేనేం చేయాలి? తవ్వకాలు చేసుకునేవారు డిడి కడుతున్నారు. రూల్ ప్రకారం పర్మిషన్ పొందుతున్నారు. ఇందులో నేను చేసిన తప్పేంటి? ఎవరికో జరిగిన నష్టం ఏంటి? ఇలాంటి విషయాలపై నేను కాపలా ఉండాలా? మాకు ఇంకేం పనులు ఉండవా? అంటూ వివరణ కోరిన వారిపై ఇలాంటి ప్రశ్నల వర్షం కురిపిస్తూ విసుకు పడుతున్నారు.

ఇట్టి విషయమై సంబంధిత ఉన్నత అధికారికి సెలవు పెట్టి వెళదామనుకుంటే ఆయన ఒప్పుకోవడం లేదని చెప్పుకొచ్చారు. చిట్ట చివరికి కింద స్థాయి సిబ్బందిని నివేదిక తయారు చేయాలని సూచించడం జరిగిందన్నారు. తదుపరి రిపోర్టు తయారుచేసి కలెక్టర్ కి అందజేయడం జరుగుతుందన్నారు. ఇకపై ఏం రాసుకుంటారో రాసుకోండని సమాధానమిచ్చారు. జిల్లా ఇరిగేషన్ శాఖలో ఓ అధికారి పనితీరు ఇలా వుంది. బాధ్యత కలిగిన అధికారిని వివరణ కోరగా ఇలా ఇష్టం లేని విధంగా, కష్టంగా సమాధానం చెప్పడం విశేషం. 30 సంవత్సరాలు అనుభవం కలిగిన అధికారి ఇలా సమాధానం చెబుతున్నారంటే పలు అనుమానాలకు తావిస్తోంది. ఇట్టి విషయమై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజల ఆరోపణ మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి, తన ఇష్టానికి తవ్వకాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని ప్రజా అభిప్రాయం.

### తక్షణమే మెయిన్ కెనాల్ సరి చేయాలి

ఇలాగే మొరం తవ్వకాలకు పర్మిషన్ మెయిన్ కెనాల్ తెగిపోవడానికి అధికారులే కారణమైనారని రైతులు చెబుతున్నారు. కట్టపై రక్షణకోసం పోసిన మొరం పూర్తిగా తరలించి ఆ ప్రాంతాన్ని అంతా చదును చేశారు. దీంతో గతంలో కురిసిన వర్షాలకు వరద నీరు చేరి మెయిన్ కెనాల్ ధ్వంసమైంది. జరిగిన నష్టాన్ని భర్తీ చేసే విధంగా సంబంధిత అధికారులే కెనాల్ పనులు త్వరితగతిని పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు

(మొదటి పేజి తరువాయి)

కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంఎల్ఎలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, ఎంఎల్‌సి మధుసూదనా చారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యతో పాటు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ, దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వని నగర ప్రజలకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. రేవంత్ రెడ్డి ఎత్తైన కుర్చీలో కూర్చొని గొప్ప మనిషిని కావాలని భావిస్తున్నాడని%ౌ%.కానీ కెసిఆర్‌లా ప్రజలకు మంచి చేసినప్పుడు మాత్రమే వారి గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకోగలమని గుర్తించటం లేదని అన్నారు. మూసీ, హైడ్రా, ఆటో డ్రైవర్లు%ౌ%ఇలా నగర ప్రజలపై పగ పెంచుకుని కాంగ్రెస్ సర్కార్ వారిని వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెడుతున్న బాధలను చెప్పుకునేందుకు ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారని%ౌ%తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందని అన్నారు.

కాంగ్రెస్ తప్పుడు హామీలను నమ్మి మోసపోయామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కెటిఆర్ పేర్కొన్నారు. వెలుగు విలువ చీకటి ఉన్నప్పుడే తెలుస్తుందని%ౌ%కెసిఆర్‌ను పోగొట్టుకున్నామని ప్రజలంతా ఆవేదనలో ఉన్నారని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలవటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి పదవులు, ఇతర పదవులు అనుభవించిన వారు పార్టీ మారినప్పటికీ కార్యకర్తలు మాత్రం బిఆర్ఎస్‌కు కొండంత అండగా ఉన్నారని చెప్పారు. కష్ట సమయంలోనే ఎవరు మనవారు, ఎవరు బయట వాళు అనేది తెలుస్తుందని అన్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న హైదరాబాద్‌ను మూడు లేదా నాలుగు ముక్కలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని కెటిఆర్ ఆరోపించారు.

జర్నలిస్ట్ వార్త
RNI NO:Title-Code:-TELTEL02102
తెలుగు దిన పత్రిక
బుధవారం 27 నవంబర్ 2024

# భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి

### -75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి...

### - కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్



వర్ధన్నపేట. నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త ): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం, ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదు అని వర్ధన్నపేట కాంప్లెక్స్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగా అనిల్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిండంతో మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ 200 మంది విద్యార్థులు గ్రామంలో ఫిరంగిగడ్డ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ 1949 నవంబరు 26వ తేదీన కానిస్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా కానిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియాను అడాప్ట్ చేసుకుంది అన్నారు. 1950 నవంబరు 26 నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అమలులోకి వచ్చి నవంబర్ 26వ తేదికి 75 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. భారతదేశంలో ఎన్నో మతాలు, కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమే. అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నాము. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా మనందరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఉన్న మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వమని, ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడడంలో భారత రాజ్యాంగందే కీలక పాత్ర అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్, న్యాయ కోవిదులు, రాజ్యాంగ నిపుణులు, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు సాధు రమేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బరిగెల దేవయ్య, కుమారస్వామి, అశోక్ కుమార్, మదన్మోహన్, లలిత్ కుమార్, సునీత, కళ్యాణి, సుధారాణి, ప్రియదర్శిని, మంజు సుప్రియ, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు భ్యూల బెట్రిస్, రాజకుమారి, రహీం, సురేష్, జూనియర్ అసిస్టెంట్ జై అంజలి, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కొంటా

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు






వరంగల్,26నవంబర్(జర్నలిస్ట్ వార్త ): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ, 2వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంద్రాతి నాగరాజు అనారోగ్యంతో మృతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుడి నివాసానికి చేరుకొని భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.తదనంతరం అదే గ్రామానికి చెందిన గంద్రాతి కార్తీక్,దామెర శ్రీను లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవరకొండ అనిల్,ఎం. రవి యాదవ్, చార్లెస్ నందకిషోర్,సారంగపాణి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ట్యాంపరింగ్ చేయబడవు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ, దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. ఈ.వి.ఎం. ట్యాంపరింగ్ పై పిటిషనర్ చేసిన వాదనలను న్యాయస్థానం తిరస్కరించినట్లు తెలిపారు. ఎన్నికలలో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈ.వి.ఎం.ల విశ్వసనీయతను, ప్రశ్నించే నాయకుల అస్థిరతను ఎత్తి చూపిందని తెలిపారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల అధికారి వివిధ ప్రచార మాధ్యమాలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసి, ఈవీఎంలపైన అవగాహన కల్పించాలని సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి, ప్రజాస్వామ్య ప్రాతిపదికగా నిర్వహించే ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే భారత రాజ్యాంగం దిక్సూచి.

### .రాజ్యాంగ రచయిత కు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలు

### -వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







వరంగల్ జిల్లా బ్యూరో / నవంబర్26(జర్నలిస్ట్ వార్త ):డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో మనం రూపొందించుకున్న భారత రాజ్యాంగం,ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకే దిక్సూచి అనడంలో సందేహం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకున్న రోజును గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు నా శుభాకాంక్షలు అన్నారు.భారతదేశంలో ఎన్నో మతాలు,కులాలు, జాతులు కలిసి మనుగడ సాగిస్తున్నాయంటే అది మన రాజ్యాంగం గొప్పతనమేనని అన్నారు.అంతటి మహత్తరమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన డాక్టర్ అంబేద్కర్ మనకు ప్రాత:స్మరణీయుడని కొనియాడారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడికి నా ఘన నివాళి అర్పిస్తున్నానని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటూ సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పురోగమిస్తామని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నానని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్



పర్వతగిరి, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల పరిధిలోని లబ్ధిదారులకు మంగళవారం కల్యాణ లక్ష్మి, షాదిముభారక్ 39 మందికి సుమారు 39 లక్షల 4వేల 524 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 20 లక్షల 20 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మొదటిసారి ఎమ్మార్వో కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మార్వో,కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని,మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 80961017107 నెంబర్ కి ఫోన్ చేసి నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# అనాధాశ్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యం అందజేత




రాయపర్తి/నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త): మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ హాయత్ నగర్ లోని సుధీర్ ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లో ఉన్న 125 మంది అనాధ విద్యార్థులకు మూడు క్వింటాళ్ల బియ్యాన్ని తన ఫౌండేషన్ ప్రతినిగులతో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పురుషోత్తం రెడ్డి, హరిప్రసాద్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి మూలం సైన్స్

**- విద్యార్థులు శాస్త్రీయజ్ఞానం పెంపొందించుకోవాలి**

**- సైన్స్ ఫెయిర్ ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**- సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీయవచ్చు**

**- ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**

**- విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి**

**- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**



వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాస్థాయి ఇన్స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నర్సంపేటలోని శివాని పబ్లిక్ స్కూల్లో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. 26వ, తేదీ నుండి 28వ, తేదీ వరకు నిర్వహించనున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీలు బసవరాజ్ సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, వనరుల పెంపునకు సైన్స్ దోహధం చేస్తుందన్నారు. సైన్స్ ఫెయిర్ లాంటి ఎగ్జిబిషన్లు నిర్వహించడం వల్ల విద్యార్థులలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు.బాలలు అనారోగ్యం బారిన పడకుండా సేంద్రీయ వ్యవసాయం ద్వారా తయారైన ఆహారం తినాలని తెలిపారు. భారతదేశం వ్యవసాయ ప్రధాన దేశమని, నూతన టెక్నాలజీని విద్యార్థులు ఆవిష్కరించి, భావి శాస్త్రవేత్తలుగా తయారై ఉత్పత్తిని పెంపొందించే పనిముట్లు, వంగడాలను కనిపెట్టాలని కోరారు. అబ్దుల్ కలాం లాంటి శాస్త్రవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ విషయాల పైన ఆసక్తి పెంపొందించుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాస్త్ర సాంకేతికతపైన విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్లు, ఇన్స్పైర్ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంస నీయమన్నారు. సైన్స్ ఫెయిర్ వలన విద్యార్థులలోని ప్రతిభాపాటవాలని వెలికి తీయవచ్చని, వారిలో నైపుణ్యాలను పెంపొందించడానికి సైన్స్ ఫెయిర్ ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, సైన్స్ ఫేర్ వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని అంతర్గత నైపుణ్యాల వెలికిలోకి వస్తాయన్నారు. పాఠశాలల్లో కూడా తాము నేర్చుకున్న విషయాల పైన మిగతా విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. భారతదేశ అభివృద్ధి, శాస్త్ర సాంకేతికత వల్లనే సాకారం అవుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే శాస్త్రీయ విషయాలపైన ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి , వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రాం రెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్ డి ఓ పి. ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, దుగ్గొండి తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు కొల్లూరి ఫ్లోరెన్స్, ఉండ్రాతి సుజన్ తేజ, కె. సుభాష్, నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, శివాని పబ్లిక్ స్కూల్ మోతే సమ్మిరెడ్డి, కరస్పాండెంట్ రాహుల్ వర్మ, ట్రస్మా నాయకులు నాగార్జున రెడ్డి, రమేష్, నిర్వహణ కమిటీ సభ్యులు పట్టాభి,వివిధ కమిటీల బాధ్యులు, ప్రెస్ కమిటీ కన్వీనర్ ఎల్ సుధాకర్ రావు, కో కన్వీనర్ పిన్నింటి బాలాజీ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు , వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 147 ఇన్స్పైర్ ప్రాజెక్టులను, 450 కి పైగా ఆర్బివిపి ఎగ్జిబిట్లను విద్యార్థులు ప్రదర్శించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేసిన ప్రారంభ నృత్యం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. శివాని పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్వాగతం నృత్యాన్ని చేశారు. మొదటిరోజు 1500 మందికి పైగా విద్యార్థులు సైన్స్ ఫెయిర్ సందర్శించారు. 27 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సందర్శకులు వీక్షించడానికి తరలిరావాలని డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.







# రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పెంపొందించుకోవాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా - కేంద్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**
**- భారత దేశం యొక్క అత్యంత విశిష్టత మన రాజ్యాంగమని కొనియాడిన జిల్లా కలెక్టర్**















**వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త):**
భావిభారత పౌరులైన విద్యార్థులు రాజ్యాంగ స్ఫూర్తిని తెలుసుకోవడంతో పాటుగా పాటిస్తూ ముందుకు సాగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. రాజ్యాంగం ఆమోదింపబడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఈ స్ఫూర్తి మెరుగుపడుతుందని ఆమె అభిప్రాయ పడ్డారు. కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని ఆధ్వర్యంలోని ఏవీవీ డిగ్రీ కళాశాలలో నేడు ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ ఛాయా చిత్ర ప్రదర్శనకు మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వ్యాసరచన, వక్తృత్వ వికాస సహా వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత ప్రత్యేకత అని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని విద్యార్థులు పాటించడమే కాకుండా ఇతరులు నిర్వర్తించేలా చేయాలని కలెక్టర్ కోరారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతదేశం ప్రత్యేకతని పేర్కొన్నారు. మన దేశ రాజ్యాంగం ప్రపంచంలో అనేక దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు దూరంగా ఉంచడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందని అన్నారు. విద్యార్థులు రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఆదేశిక సూత్రాలు, హక్కులు, విధుల గూర్చి చదవడంతో పాటుగా ఆచరించడంపై దృష్టి సారించాలని సూచించారు. పౌరులుగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రశ్నించే అవకాశం ఈమేరకు ముందుండాలని అన్నారు. ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్లు విద్యార్థులలో రాజ్యాంగం పట్ల మరింత గౌరవభావం పెంపొందించేందుకు దోహదపడ్డారని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో బూత్ వద్ద విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ ఫోటోలు దిగి వారిలో ఉత్సాహం నింపారు.

### కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని

కార్యక్రమ నిర్వాహకులైన కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు అవడాన్ని పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు వేడుకలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. 1949, నవంబర్ 26న, భారత రాజ్యాంగాన్ని ఆమోదించారని పేర్కొంటూ, రాజ్యాంగ రచనలో డా: బీఆర్ అంబేద్కర్ ప్రధాన భూమిక పోషించారన్నారు. రాజ్యాంగ పీఠిక ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మనమందరం తెలుసుకోవచ్చునని వివరించారు. 2 రోజుల పాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ను వీక్షించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పీఠికచే భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాటుగా వేదికపై రాజ్యాంగ పీఠిక ప్రత్యేకంగా ప్రదర్శింపచేశారు. కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పీఠికలోని అంశాలతో హాజరైన వారిచే ప్రతిజ్ఞ చేయించారు.

### ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి

75 ఏళ్ల గణతంత్రంలో 106 సార్లు రాజ్యాంగ సవరణలు జరిగాయని ఏవీవీ కళాశాల ప్రిన్సిపల్ భుజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రాజ్యం పదిలంగా ఉంది అంటే అందుకు కారణం సామాన్య జనమే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులనై కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ అధికారి శ్రీధర్ సూరునేని, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, ఎంఈఓ అశోక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ కాలేజీల బోధన సిబ్బంది, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): 75వ, భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్లో మంగళవారం ఘనంగా నిర్వహించి, రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి, మనకు మనం అర్పించుకున్న దినంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, పర్యవేక్షకులు రమేష్, చంద్రశేఖర్, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇంచార్జ్ ని కలసిన మండల నాయకులు



బోథ్/ నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త):
నెరడగొండ మండలం లోని బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ పార్టీ కార్యాలయం లో ఆడే గజేందర్ ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు . రాబోవు స్థానిక సంస్థల గెలుపొందే విధంగా కార్యకర్తలు సైనికుల పనిచెయ్యాలన్నారు. బజార్ హత్నూర్ మండలం లోని రోడ్లు,మంచినీరు, అర్హులైన పేదవారికి ఇందిరమ్మ అందించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. బజార్ హత్నూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానిందే దినేష్ కుమార్ బోథ్ మాజీ ఎంపీటీసీ చట్ల ఉమేష్,రాథోడ్ నందు కుమార్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పిడి చట్టం కింద నాటుసారా నేరస్తుల నిర్బంధం

**- నాటసారా తయారీకి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవు- వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన రావు**

వరంగల్ బ్యూరో, నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాటు సారా నిర్మూలించడం కొరకు విస్తృతంగా దాడులు చేయడం జరుగుతుందని మంగళవారం ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఐనప్పటికీ కొందరు వ్యక్తులు తమ ప్రవర్తన మార్చుకోకుండా మళ్లీ మళ్లీ నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వరంగల్ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన ధరావత్ ధన్ సింగ్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నెక్కొండ మండలం చెరువు ముందరి తండాకు చెందిన బానోతు సరియ అనే వ్యక్తులు తరచుగా నాటుసారా తయారీ, రవాణా, అమ్మకం చేస్తూ పట్టుపడ్డారని తెలిపారు ఇలాంటి వ్యక్తులు తమ ప్రవర్తనను మార్చు కోవడం లేనందున వీరిపై నమోదైన కేసుల వివరాలతో వరంగల్ రూరల్ జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కి నివేదిక




సమర్పించగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇద్దరు నేరస్తులపై పిడి చట్టం ప్రయోగించి, వారిని చర్లపల్లి సెంట్రల్ జైలులో నిర్బంధించడం జరిగిందన్నారు. ఈ పిడి చట్టం కింద నిందితులను నిర్బంధించడానికి కృషిచేసిన జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మురళీధర్, పరకాల సిఐ తాతాజీ, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, స్టేషన్ల ఎస్సైలు, సిబ్బందిని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు అభినందించారు.

### నాటుసారా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మడం, నాటు సారా తయారీకి కావలసిన ముడి పదార్థాలను అమ్మడానికి పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి, బైండోవర్లు చేయడం జరుగుతుంది. బైండోవర్లు ఉల్లంఘించిన వ్యక్తులను చట్టం ప్రకారం శిక్షించడం, ఐనప్పటికీ మారకుండా తిరిగి నేరాలకు పాల్పడితే, పిడి చట్టం ప్రయోగించడం జరుగుతుందని వరంగల్ డివిజన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన రావు తెలిపారు. ఇప్పటికైనా ఈ నేరాలలో ఉన్నటువంటి వ్యక్తులు తక్షణం నాటుసారా నేరాలను విడిచిపెట్టమని హెచ్చరించారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**- పూలమాల వేసి నివాళులు అర్పించిన తహసీల్దార్.**



రాయపర్తి, నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త):మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మండల తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఐత రాజు లు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాచర్ల పరమేశ్వర్, గారె సందీప్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గారె నరేష్, పిరని ప్రవీణ్, రాము, ప్రశాంత్, మధు,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి

**-జిల్లాలో పలు జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన - అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి.**

ఖమ్మం జిల్లా బ్యూరో /నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త ):
జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలోని జి.ఆర్.ఆర్. ఇండస్ట్రీ, తల్లంపాడు గ్రామంలోని శ్రీ బాలాజీ, పొన్నెకల్ గ్రామంలోని జి.ఆర్.ఆర్. జిన్నింగ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, ఎంత సమయం తీసుకుంటుంది, తేమ పరీక్ష లను అదనపు కలెక్టర్ తనిఖీ చేసి, రైతులతో మాట్లాడారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 648 మంది రైతుల నుంచి 8 వేల 487 మెట్రిక్ టన్నుల పత్తి మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు జిన్నింగ్ మిల్ వద్ద ఎదురుచూసే అవకాశం రానివ్వకుండా ఉదయం





పూట వచ్చిన నాణ్యమైన పత్తిని ఆ రోజే కొనుగోలు చేస్తున్నామని అన్నారు.
పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లుకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కల్వకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని అదనపు కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు కొనుగోలు పత్తి, ఎంతమంది రైతులు, సరాసరి తేమ, సరాసరి ధర చెల్లించింది పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, సిసిఐ ప్రతినిధి అవినాష్, మార్కెట్ కార్యదర్శులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, వీరాంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆదర్శ్, హిమబిందు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలలో
## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**-రాజ్యాంగం భారతీయులందరికీ పవిత్ర గ్రంథం**
**-ఉప్పరపల్లి హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం సునీత.**





**చెన్నారావుపేట నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త ):** 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండలం జడ్.పి.హెచ్.ఎస్. ఉప్పరపల్లి లో సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్, హంస రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యాంగదినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి హెచ్.ఎం. ఎస్.సునీత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోషల్ ఉపాధ్యాయులు ఏ. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గురించి, దాని ప్రాశస్త్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ పీఠికను చదివి అర్థం చేయించారు. రాజ్యాంగం రాసిన ప్రముఖులను గురించి ఉపన్యాస పోటీలు నిర్వహించారు. రంగవల్లులతో రాజ్యాంగం గురించి చిత్రించారు. వివిధ రకాల పోటీలు నిర్వహించారు.ఇంచార్జ్ హెచ్ఎం సునీత మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడానికి రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ మొదలైన మేధావులు ఎంతో శ్రమ పడ్డారని, భారతీయులందరికీ రాజ్యాంగము పవిత్ర గ్రంథం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సునీతతో పాటు సీనియర్ ఉపాధ్యాయులైన రాగి శశిధర్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె. మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జహేద్ పాల్గొన్నారు.

# చట్ల ఉమేష్ సేవలు అభినందనీయం

## -మోడల్ స్కూల్ సమస్యను పరిష్కరించిన ఉమేష్.



బోథ్ / నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త): బోథ్ మండల కేంద్రానికి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్ సేవలు అభినందనీయమని మోడల్ స్కూల్( ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ) పోషకులు, ఉపాధ్యాయులు కొనియాడారు. మోడల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోషకులు పాఠశాల ముందు వాహనాలు, సైకిళ్లు పార్కింగ్ చేయడానికి ప్రతి నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. సాయంత్రం వేల లో



పాఠశాల పూర్తయిన తర్వాత పార్కింగ్ స్థలం సరిగా లేక పాఠశాల ముందు తీవ్ర వాహనాల రద్దీ ఏర్పడి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీన్ని గమనించిన పోషకులు ఈ విషయాన్ని చట్ల ఉమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన పాఠశాల ముందు వాహనాలు నిలపడం కోసం బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించి, మొరం పోయించారు. దీంతో గత కొన్నేళ్లుగా విద్యార్థులు ఉపాధ్యాయులు పోషకులు పడుతున్న ఇబ్బందులను ఉమేష్ పరిష్కరించారు. మంగళవారం పాఠశాలలో ఆయనకు అభినందన సభ ఏర్పాటు చేసి శాలువా, పూలమాలతో వారు సన్మానించారు. తన సొంత నిధులతో విద్యార్థుల





సమస్యను పరిష్కరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పోషకులు జవ్వాజి శ్రీనివాస్, రాజు, సనా, స్వామి, పోశెట్టి, మంగరపు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సెక్రెటరీ వెంకటేశ్వర్లును సన్మానించిన అన్నారుగూడెం కాంగ్రెస్ నాయకులు..



తల్లాడ/నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో సెక్రటరీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లును గ్రామ కాంగ్రెస్ నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. గ్రామాభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, చింతల నరేష్, గోవిందు సురేష్, పిన్ని హరీష్, తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనులతో కూలీలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

వరంగల్ నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రజా రంజక పాలన అందించడమే లక్ష్యంగా ముందుకెళుతున్నదని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదా విజయోత్సవ వేడుకలు నిర్వహించి, ఈజీయస్ పనులను ప్రారంభించారు. ఎన్ ఆర్ జి ఎస్ కూలీలను వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలు నిజం కావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని, గ్రామీణ ఉపాధి పథకం కింద కూలీలు పలు రకాల పనులు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ప్రతి పల్లెలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. 2006 సంవత్సరంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి గ్రామాలలోని కూలీలకు పనులు



కల్పించాలని ఉద్దేశంతో కూలీలకు పనులు కల్పించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారని అన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారా విడుదల అవుతున్న నిధులతో గ్రామాలలో సిసి రోడ్లు, చెరువుల లో పూడికతీత, డ్రైనేజీ పనులు, భవన నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. 100 రోజుల పనులలో కూలీలు నిర్లక్ష్యం చేయకుండా పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిపాదించే పనుల విషయంలో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ, ఆయా పనులను చేపడుతున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. గ్రామసభల్లో నిర్ధారించిన పనులకు ప్రాధాన్యం






ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, ఆర్డీవో ఉమారాణి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో, ఈజీఎస్ ఆధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ , విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

తల్లాడ/నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త): :నారాయణ పురం గ్రామం లో భారత రాజ్యాంగం నిర్మాణం దినోత్సవం సందర్భంగా మంగళవారం మహనీయుడు డా " భి. ఆర్ అంబేద్కర్ , విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్,పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో తల్లాడ మండలం, పొట్టేటి జనార్దన్ రెడ్డి, నూకర ప్రసాదు వార్డు నెంబర్లు, ఆనందరావు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.




# ఇల్లందలో 75 వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...





వర్ధన్నపేట/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ):ఇల్లంద గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో 75 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రాజకీయ పార్టీల నాయకులు రాజ్యాంగ చిత్రపటానికి,బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం కల్పించిన హక్కులు,భారత రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి,బీజేపీ మండలపార్టీ అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి,మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,బిఆర్ఎస్ నాయకులు తుమ్మల యాకయ్య, ఏరుకొండ వేణుగోపాల్ రావు,కంజర్ల రవి,టెంపుల్ చైర్మన్ పెద్ది రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి,తాండ్ర సంపత్,అందే కృష్ణమూర్తి,రాజు యాదవ్,పొన్నాల నాగరాజు,తాండ్ర పవన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు

## . ఎమ్మెల్యేడాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

తల్లాడ/నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త ):
తల్లాడ మండలం – నారాయ బంజర్ గ్రామం – నారాయ బంజర్ గ్రామం లో 3.50 లక్షలు ఈ జి ఎస్ ప్రభుత్వ నిధులతో క్యాటిల్ షెడ్ ( పశువుల షెడ్ ) పనులు మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గండాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమం లో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు . తల్లాడ మండలం లో ఒక కోటి 50 లక్షలు ఈ జీ ఎస్ ప్రభుత్వ నిధులతో తల్లాడ మండలం లో 9 క్యాటిల్ షెడ్స్, 27 నర్సరీ లు,1 నాడేపు కంపోస్ట్ లు,గల్లి కంట్రోల్ వర్క్ లు 2,డ్రిప్ హార్టికల్చర్ 3 ఎకరాలు, చెక్ డ్యామ్ 1,ఫార్మ్ పాండ్స్ 5, రూఫ్ టాప్స్ 5,ఏం స్ పిట్స్ 10, జీపీ బిల్డింగ్ 1,స్కూల్ టాయిలెట్స్ 1,సీసీ రోడ్స్ 1కిలో మీటర్స్ ఆజోలా కాంస్ట్రాక్ క్షన్ 20,పౌల్ట్రీ షెడ్ 1,మొత్తం 76 వర్క్స్ లకు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపట్టటం జరుగుతుంది అని



తెలియజేసిన ఎమ్మెల్యే. కొత్త నారాయ బంజర్ గ్రామం లో కాంగ్రెస్ ప్రభుత్వం లో చేపట్టిన గ్రామ అభివృద్ధి గ్రామ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం లో చేసిన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి గురించి సంతృప్తి చెందుతూ, ప్రజలకు అందిన,అందుతున్న పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఆధ్వర్యంలో సంవత్సర పాలనా కాలంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు సంతృప్తిగా ఆనందంగా ఉన్నారు అని తెలియజేసిన డాక్టర్ మట్టా



రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లీ ఏంచేస్తునావు ఏ ఏం సి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు,ప్రభుత్వ అధికారులు ఆర్డీవో, ఎమ్మార్వోఎంపీడీఓ,డి ఆర్ డి ఈ, ఏ ఈ, ఎంపీ ఓ , సెక్రటరీ, తల్లాడ మండలం,గ్రామ కాంగ్రెస్ నాయకుల వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి వీర రెడ్డి మాజీ ఎంపీటీసీ రఘుపతి రెడ్డి గుర్రం శీను మాజీ జెడ్పిటిసి ప్రసాదు, కాంగ్రెస్ నాయకులు గోపాల్ రావు కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**ఐనవోలు/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ):** జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం,గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం మండలంలోని కక్కిరాలపల్లి గ్రామంలో నిర్వహించినట్టు మంగళవారం పంతిని పశువైద్య అధికారి డాక్టర్ బేతి వినయ్ తెలిపారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో 66 పశువులు రాగా 26 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 ఆవులకు కృత్రిమ గర్భధారణ 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు. గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విఏ వినయ్,ఓయస్ రవి,గోపాలమిత్ర సూపర్వైజర్ వై రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు మల్లెపాక సంపత్,సూదగోని గోపాల్,మైదం రజిత పశువైద్య సిబ్బంది, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

## -పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి.

రాయపర్తి/నవంబర్ 26 (జర్నలిస్ట్ వార్త):రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా మండలంలోని రాగన్న గూడెం గ్రామ%శీ%లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం లో మూడు లక్షల రూపాయలతో నిర్మించిన ఫారం ఫండ్ పనులకు భూమి పూజా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనాతికాలంలోనే అనేక సంక్షేమ పథకాలకు స్వీకారం చుట్టింది అన్నారు.



అతి త్వరలోనే మిగతా అన్ని హామీలను అమలు చేస్తామని తెలిపారు. గ్రామాల రూపురేఖలు మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.ఫారం ఫండ్ తో అనేక లాబాలున్నాయని అన్నారు.

ఫామ్ ఫండ్ వల్ల భూగర్భ జలాలు పెంపొందుతాయని అన్నారు. ఫాం ఫండ్ లో చేపల పెంపకంతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఏపీఓ కుమార్ గౌడ్,బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ వైస్ సరికొండ కృష్ణారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్ధన్ రెడ్డి,పెండ్లి మహేందర్ రెడ్డి,భగవాన్,ఉస్మాన్, కోటేశ్వర్,భిక్షపతి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పట్నం నరేందర్ రెడ్డి బెయిల్ పిటీషన్ వచ్చే నెల 5కు వాయిదా

హైదరాబాద్: నవంబర్ 26,(జర్నలిస్ట్ వార్త): లగచర్ల ఘటనలో అర్టెసన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరో కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. గత నెల బొంరాస్‌పేట పోలీసులు కేసు నమోదు చేసినట్లు పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ కేసులో నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశముందని, కాబట్టి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఈ కేసుకు సంబంధించి ప్రభుత్వం తరపు న్యాయవాది కూడా వాదనలు వినిపించారు. బొంరాస్‌పేట పోలీసులు నమోదు చేసిన కేసులో పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయడం లేదని వెల్లడించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను వచ్చే నెల 5వ తేదీకి వాయిదా వేసింది.



## ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం.

**-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



వర్ధన్నపేట/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ): భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట టౌన్ లోని అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పూలమాల వేసి ఆ మహనీయుడు దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం, విలువలకు పెద్దపీట,ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ చోటే బాయ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,పర్వతగిరి మాజీ జెడ్పీటీసీ సింగులాల్,మైదం బుచ్చిమల్లు,బొక్కల గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాంపెల్లి రవీందర్,మహిళా మండల నాయకురాలు తీగల సునీత గౌడ్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,మైనార్టీ మండల నాయకులు ఎండీ వర్షిద్,తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో అత్యంత వైభవంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవం

**-అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కొండేటి శ్రీధర్**

వర్ధన్నపేట/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పూలమాల వేసి నివాళులు అర్పించి దేశ ప్రజలకు 75 వ రాజ్యాంగ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి రాష్ట్రంలో,పార్లమెంటులో అధికారికంగా అత్యంత వైభవంగా రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భారత రాజ్యాంగాన్ని రచించి 75 పూర్తి కాగా ఎక్కువకాలం దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్ పార్టీయేనని,ఆరోజున భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ని చటసభల్లో ఓడించడానికి ప్రయత్నించింది కాంగ్రెస్ పార్టీయే అని ఆరోపించారు.కాంగ్రెస్ పరిపాలనలో దేశ ప్రజలు అణిచివేతకు గురయ్యారు తప్ప ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు.భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు అనుసరించి వారి వారి పరిపాలన





కొనసాగిస్తున్న.దేశంలోని కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం పూర్తిగా రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 మాసాలు గడిచిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోలేక తుంట ఎత్తేసి మొద్దెత్తుకున్న విధంగా ఉందని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుంటే ఈ యొక్క నియోజకవర్గంలో మాత్రం ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోలేక ప్రజలకు ముఖం చూయించలేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. అందుకే నియోజకవర్గ ప్రజలు పెనంలో కెళ్ళి పొయ్యిలో పడ్డట్టు అయింది మన వ్యవస్థ అని, దోచుకునే వాడు పోయిండు అనుకుంటే దాచుకునే



వాడు వచ్చాడు అనే పరిస్థితిలో ఏమి చేయలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు పోలెపాక శ్రీధర్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు రాజేందర్,వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు పెద్దూరి రాజు,మండల అధ్యక్షులు రాయపురం కుమారస్వామి,జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా ఇంచార్జ్ బాబురావు,బీసీ మోర్చా 6వ అధ్యక్షులు మైస రాము,ఎస్సీ మోర్చ పట్టణ అధ్యక్షులు కొండేటి బాబు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం.

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**





పర్వతగిరి/నవంబర్ 26(జర్నలిస్ట్ వార్త ):పర్వతగిరి మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి,షాదిముభారక్ 39 మంది లబ్దిదారులకు సుమారు 39 లక్షల 4వేల 524 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం పంపిణీ చేశారు.అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 64 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) సుమారు 20 లక్షల 20 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మొదటిసారి ఎమ్మార్వో కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మార్వో,కార్యాలయ సిబ్బంది ఎమ్మెల్యే ను గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంగా ముందుకు పోతున్నామని అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని,ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని,మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 80961017107 నెంబర్ కి ఫోన్ చేసి నా దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ లక్ష్యం.

**-పల్లె ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకే ఉపాధి హామీ పథకం.**

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ): గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చెందుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మండలంలోని బండౌతపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే కట్టు కాలువ పనులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తికి ఉపాధి కలగాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్కరికి 100రోజుల పని కల్పించారని గుర్తు చేశారు. నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ



రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేస్తున్నారని తెలిపారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బండౌతపురం గ్రామంలోని కట్టు కాలువ పనులకు సుమారు 16.50 లక్షల నిధులు ఎంఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలచే ఎంపీడీఓ రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఎంపీడీఓ వెంకటరమణ,స్పెషల్ ఆఫీసర్ వినాయేందర్ రెడ్డి,ఏఈ పీఆర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు,రాయపురం సాంబయ్య, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల





వెంకన్న గౌడ్,మరుపట్ల సాయి,బండారి సతీష్, అక్బర్,నాంపల్లి రవిందర్,తీగల సునీత,గుజ్జ రవిందర్ రెడ్డి,ఏపీఓ,టీ ఏ,పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్,గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి హామీ కూలీలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులను అప్పుల పాలు చేసిందే బిఆర్ఎస్

**-దేశ చరిత్రలోనే మొట్ట మొదటి సారి రూ.2 లక్షల ఋణమాఫీ చేసింది కాంగ్రెస్**

**-యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం**





వర్ధన్నపేట/నవంబర్26(జర్నలిస్ట్ వార్త ) :కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది,అలాంటి పార్టీ రైతులపై ప్రేమ ఒలకబోయడం సిగ్గు చేటని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కుల్ల యాకాంతం అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాకాంతం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కన్నతల్లి లాంటి పార్టీని వదిలి పక్క పార్టీల పంచన చేరి సిగ్గులేని మాటలు మాట్లాడుతున్న కౌశిక్‌రెడ్డి చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పులు చేసిన మాట గుర్తు చేస్తే అదేదో తప్పైనట్లు చెప్తున్న కౌశిక్‌రెడ్డి రైతులకు ఏం చేయడానికి అప్పులు చేశారో చెప్పే దమ్ముందా..? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో రైతులు సబ్బండ వర్గాల ప్రజలు ఆశిర్వాదంతో అధికారంలోక వచ్చి ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఒకేసారి రూ. 2 లక్షల రూపాయల ఋణమాఫి చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.గత ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని తుంగలో తొక్కి రైతులను అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు అదే ఋణమాఫీపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.లక్షలాది మంది రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఋణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తుండడంతో బీఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదని అందుకే పనికిరాని విమర్శలు చేస్తూ నవ్వుల పాలౌతున్నారని ఎద్దేవా చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో గాని తెలంగాణ ఏర్పాటు జరిగి గత 10 ఏండ్ల పాలనలో గాని రైతులకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ కమిటీలలో రైతుల బాదలు తెలియని వారికి అప్పగించి రైతుల గోస పుచ్చుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును మార్చి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో సామాన్య రైతులకు,రైతు కుటుంబానికి చెందిన వ్యక్తులకు మార్కెట్ కమిటి చైర్మన్‌లుగా ఎలాంటి పైరవీలకు తావులేకుండా అవకాశాలు ఇస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లకు పైగా నిధులను మింగి రైతులను,రాష్ట్రంను పీకల్లోతూ అప్పుల్లో ముంచి ఇపుడు రాష్ట్రంలో రైతులే లేనట్లు అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంటలే పండనట్లు చేస్తున్న కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు ఆయన అవగాహనలేమికి నిదర్శనమని అన్నారు.దేశ చరిత్రలోనే ఏనాడు లేని విధంగా రికార్డు స్థాయిలో పంటలు పండిరచిన తెలంగాణ రాష్ట్ర రైతులకు నేడు పంటలకు అవసరమైన నీటిని పగిలిపోయిన కాళేశ్వరం నుండి రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన శ్రీరాం సాగర్,నాగర్జున సాగర్,ఎల్లంపల్లి, నెట్టెంపాడు తదితర ప్రాజెక్టుల నుండే వచ్చాయని యాకాంతం దుయ్యబట్టారు.అంతేకాకుండా గత పదేళ్లలో గొప్పలు చెప్పుకున్న కాళేశ్వరం నుండి కేవలం 90 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇచ్చినట్లు మీ ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయని దద్దమ్మ మాటలు మాట్లాడకుండా అవరమైతే మీ పార్టీ అధినేతలను అడిగి తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.అధికారం కోల్పోయి మతి భ్రమించి పిచ్చి కూతలు కూస్తున్న బీఆర్ఎస్ నేతలు మాట్లాడే ముందు గతంలో మీ ప్రభుత్వం రైతుల పట్ల చేసిన ఆకృత్యాలను గుర్తు చేసుకుని మాట్లాడితే బాగుంటుందని లేదంటే ప్రజల చేతిలో భవిష్యత్తులో ఎదురు దెబ్బలు తప్పని హెచ్చరించారు.

# విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

# రామ్ చరణ్ సరికొత్త మేకోవర్



%గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ మూవీ 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఇక ఈ సినిమా రిలీజ్‌కు ముందే, రామ్ చరణ్ తన నెక్స్ట్ మూవీని దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్షన్‌లో తెరకెక్కించేందుకు సిద్ధమయ్యాడు. ఇప్పటికే లాంచ్ అయిన ఈ సినిమా షూటింగ్ కూడా ఇటీవల స్టార్ట్ చేశారు.అయితే, ఈ సినిమా కోసం రామ్ చరణ్ బాడీ బిల్డ్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పుడు ఈ సినిమా కోసం రామ్ చరణ్ సరికొత్త మేకోవర్‌తో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. చరణ్ కొత్త లుక్‌ను ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ డిజైన్ చేస్తున్నాడు. ఈ మేరకు మేకోవర్ అవుతున్న ప్రీ-లుక్‌ను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.ఇక ఈ లుక్ మాసివ్‌గా ఉండబోతుందని చిత్ర యూనిట్ తెలిపింది. దీంతో రామ్ చరణ్ ఈ సినిమా కోసం ఎలాంటి లుక్‌లోకి వస్తున్నాడా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా శివరాజ్ కుమార్, జగపతి బాబు తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించనున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ కన్నుమూత!



టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ లిరిక్ రైటర్ కులశేఖర్ (53) హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కులశేఖర్ చికిత్స పొందుతూ మంగళవారం నాడు తుది శ్వాస విడిచారు. పాటల రచయితగా ఓ వెలుగు వెలిగిన ఆయన తర్వాతి రోజుల్లో మానసికంగా చాలా కుంగిపోయారు. విశాఖపట్నంకు చెందిన కులశేఖర్ మొదట హైదరాబాద్‌లో జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత లిరిక్ రైటర్‌గా మారారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి వద్ద శిష్యరికం చేయడం ద్వారా సినిమా పాటలకు సంబంధించిన మెళకువలు తెలుసుకున్నారు. ప్రముఖ డైరెక్టర్ తేజ దర్శకత్వంలో వచ్చిన 'చిత్రం' సినిమా ద్వారా పాటల రచయితగా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'జయం', 'నువ్వు నేను', 'భద్ర', 'సంతోషం', 'ఔనన్నా కాదన్నా', 'వసంతం', 'రామ్మా చిలకమ్మా', 'వసంతం', 'మృగరాజు', 'సుబ్బు', 'సైనికుడు' వంటి చిత్రాల్లో సూపర్‌హిట్ పాటలు రాశారు. కానీ, ఆ తర్వాత ఆయన కెరీర్ అనుకున్న విధంగా సాగలేదు. దాంతో మానసికంగా కులశేఖర్ కుంగిపోయారు. ఓ రకమైన మానసిక రుగ్మత కారణంగా దొంగతనాలు కూడా చేసినట్టు వార్తలు వచ్చాయి. దీనికి సంబంధించిన కేసుల్లో పలుమార్లు జైలుకి కూడా వెళ్లొచ్చారు.

గత కొన్నేళ్లుగా పెద్దగా సినిమా పాటలు రాయలేదు. బయట కూడా కనిపించలేదు. అలాంటిది ఇప్పుడు ఆయన చనిపోయారని తెలిసి సినీ పరిశ్రమకు చెందినవారు సంతాపం తెలియజేస్తున్నారు. కాగా, కులశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# అఖిల్ నిశ్చితార్థం కన్ఫామ్ చేసిన నాగార్జున

అక్కినేని ఫ్యామిలీ నుంచి బ్యాక్ టు బ్యాక్ శుభవార్తలు అందుతున్నాయి. నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య తాను ప్రేమించిన శోభిత ధూళిపాలను పెళ్లాడుతున్నాడు. ఇప్పటికే ఈ జంట నిశ్చితార్థం అయింది. డిసెంబర్ 4న పెళ్లి. ఇంతలోనే ఇప్పుడు రెండో కుమారుడు అక్కినేని అఖిల్ నిశ్చితార్థానికి సంబంధించిన అధికారిక వార్త వెలువడింది. కింగ్ నాగార్జున స్వయంగా దీనిని ధృవీకరించారు. ఎట్టకేలకు అఖిల్ అక్కినేని పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. నాగార్జున అక్కినేని అందించిన వివరాల ప్రకారం.. అక్కినేని చియాన్ అఖిల్ జైనాబ్ రావ్‌జీ ని పెళ్లాడనున్నాడు. ఈరోజు నిశ్చితార్థాన్ని అధికారికంగా ప్రకటించారు. కాబోయే కోడలిని అక్కినేని కుటుంబం ప్రేమగా కుటుంబంలోకి స్వాగతించింది. ఇన్‌స్టాలో అఖిల్ తన అభిమానులతో ఈ ఆనందాన్ని షేర్ చేసుకున్నారు. "నా సంతోషం ఎప్పటికీ దొరికింది. జైనాబ్ రావ్‌జీ తో నిశ్చితార్థం చేసుకున్నాను అని ప్రకటించడం సంతోషంగా ఉంది" అని రాసారు. ఈ వార్త ఇంటర్నెట్ లో దావానలంలా మారింది. అశేషంగా ఉన్న అక్కినేని అభిమానులు, తెలుగు ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. డిసెంబరు 4న అన్నపూర్ణ స్టూడియోస్‌లో శోభితా ధూళిపాళను నాగ చైతన్య పెళ్లాడనున్నారు. ఇంతలోనే ఈ ప్రకటన రావడంతో ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా శుభవార్త అందింది. అంతకుముందు 2017లో అఖిల్ అక్కినేని-జీవీకే సంస్థానం వారసురాలు శ్రీయా భూపాల్ తమ పెళ్లిని రద్దు చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇటలీలో ప్లాన్ చేసిన వివాహం కొన్ని నెలల ముందు అనూహ్యంగా రద్దయింది. ఆ తర్వాత అఖిల్ తన సినీ కెరీర్‌పై దృష్టి పెట్టగా, శ్రీయా భూపాల్ తన ఫ్యాషన్ లేబుల్ పనిపై విదేశాలకు వెళ్లారని కథనాలొచ్చాయి.

# కొడుకుల కంటే హ్యాండ్సమ్‌గా కింగ్



టాలీవుడ్ కింగ్ నాగార్జున వయసు ఆరు పదులు దాటినా మూడు పదుల వయసు వాడి మాదిరిగానే కనిపిస్తూ ఉంటారు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇద్దరు కొడుకులు హీరోలుగా ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయినా ఇప్పటికీ నాగార్జున వారికి సోదరుడిగానే కనిపిస్తూ ఉంటారు. సాధారణంగా ఆరు పదుల వయసులో చాలా మంది సొంతంగా నడవలేక ఇబ్బంది పడుతూ ఉంటారు. అలాంటిది కింగ్ నాగార్జున మాత్రం ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాల్లో నటిస్తూ, షో లు చేస్తూ సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఫోటో షూట్స్ ను రిలీజ్ చేయడం ద్వారా ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారు. ఎప్పుడూ నాగ చైతన్య, అఖిల్ కు అన్నగా కనిపిస్తున్నాడు అంటూ నాగార్జున గురించి ఫ్యాన్స్ మాట్లాడుకుంటూ ఉంటారు. కానీ ఈసారి ఏకంగా వారిద్దరికీ తమ్ముడిగా నాగార్జున కనిపిస్తున్నాడు అంటూ నాగ్ లేడీ ఫ్యాన్స్‌తో పాటు అంతా మాట్లాడుకుంటూ ఉన్నారు. నాగార్జునను ఇంత యంగ్‌గా చూడటం ఆశ్చర్యంగా ఉందని పలువురు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఇద్దరు కొడుకుల కంటే హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నారు అంటూ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తూ అక్కినేని అభిమానులతో పాటు ప్రతి ఒక్కరూ కామెంట్స్ చేస్తూ అభినందిస్తున్నారు. ఈ స్థాయి అందం కేవలం నాగ్ కే సొంతం అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2024 సంక్రాంతికి నా సామిరంగ సినిమాతో వచ్చారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. దాంతో నాగార్జున గ్యాప్ తీసుకున్నారు. హీరోగా కొత్త సినిమాలకు కమిట్ కాకుండా ధనుష్ తో కలిసి శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేరా సినిమాలో నటిస్తున్నారు. నాగార్జున పాత్ర ఆ సినిమాలో చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. ధనుష్ పాత్రకు ఏమాత్రం తీసి పోకుండా ఉంటుందని, సినిమాలో స్క్రీన్ ప్రజెన్స్ సైతం చాలా ఎక్కువగా ఉంటుంది అంటూ మేకర్స్ ద్వారా సమాచారం అందుతోంది. కుబేరా సినిమా కోసం ఫ్యాన్స్‌తో పాటు ప్రతి ఒక్కరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారుకుబేరా సినిమాతో పాటు రజనీకాంత్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న కూలీ సినిమాలోనూ నాగార్జున నటిస్తున్నారు. హీరోగా ఎప్పుడు నాగ్ సినిమా ఉంటుందా అని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు కిక్ ఇచ్చే విధంగా ఈ లుక్‌ను షేర్ చేయడం జరిగింది. బిగ్ బాస్ కోసం ప్రతి వారం అంతకు మించి అన్నట్లుగా యంగ్ గా కనిపిస్తున్న నాగార్జున ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉన్నారు అంటూ ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున వచ్చే ఏడాదిలో అయినా హీరోగా సినిమా చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి నాగ్ సినిమా మొదలు పెట్టేనా చూడాలి.

# చీర కట్టి చూపు తిప్పనివ్వని బ్యూటీ



నితిన్ హీరోగా నటించిన 'లై' సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా పరిచయం అయిన తమిళ్ బ్యూటీ మేఘా ఆకాష్ మొదటి సినిమాతో ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కించుకోలేక పోయింది. 2017లో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన మేఘా ఆకాష్ ఆ వెంటనే నితిన్‌తోనే మరోసారి చల్ మోహన్ రంగా సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా సైతం బాక్సాఫీస్ వద్ద నిరాశ మిగిల్చింది. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ పడటంతో కోలీవుడ్‌లో తన అదృష్టంను పరీక్షించుకునేందుకు అక్కడ అడుగు పెట్టింది. మొదటి సినిమానే సూపర్ స్టార్ రజనీకాంత్ పేట కావడంతో అక్కడ అందరి దృష్టిని ఈ అమ్మడు ఆకర్షించింది. కానీ ఆ సినిమా కమర్షియల్‌గా విజయాన్ని సొంతం చేసుకోలేక పోయింది. తమిళ్, హిందీలో వరుసగా ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చిన మేఘా ఆకాష్ తెలుగులో దాదాపు మూడు ఏళ్ల గ్యాప్ తర్వాత రాజ రాజ చోర సినిమాలో నటించింది. మేఘా ఆకాష్ ఈ భాష ఆ భాష అనే తేడా లేకుండా ప్రతి భాషలోనూ వచ్చిన అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేస్తూ వస్తుంది. ఈ మధ్య కాలంలో ఈమె వరుసగా సినిమాలు చేస్తోంది. ముఖ్యంగా గత ఏడాది ఈమె నుంచి ఏకంగా ఏడు సినిమాలు వచ్చాయి.

ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పర్వాలేదు అనిపించాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఈమె నుంచి రెండు సినిమాలు రాగా మరో రెండు సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. త్వరలోనే ఆ సినిమాలు సైతం వచ్చే అవకాశాలు ఉన్నాయి.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా మేఘా ఆకాష్ అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. తాజాగా చీర కట్టులో కనిపించిన మేఘా కన్నుల విందు చేసింది. చీర కట్టి స్కిన్ షో చేస్తే జనాలు చూస్తారు. కానీ మేఘా ఆకాష్ స్కిన్ షో చేయకుండానే జనాలు చూపు తిప్పుకోకుండా చూసే విధంగా అందంగా ఉంది. ఈ స్థాయి అందం చీర కట్టులో మేఘా ఆకాష్ కి మాత్రమే సాధ్యం అనే అభిప్రాయంను నెటిజన్స్ వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. ఇప్పుడు కూడా అదే విధంగా ఈ అమ్మడి అందాల విందు ఫోటోలు వైరల్ అవుతున్నాయి.ఆరు ఏళ్లుగా ప్రేమలో ఉన్న మేఘా ఆకాష్ ఇటీవలే పెళ్లి పీటలు ఎక్కింది అనే విషయం తెల్సిందే. సాయి విష్ణుతో 22 ఆగస్టు 2024న నిశ్చితార్థం అయింది. ఈ జంట 15 సెప్టెంబర్ 2024న చెన్నైలో సంప్రదాయ వివాహ వేడుకలో వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమాల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, ముందు ముందు వరుసగా సినిమాలు చేస్తానంటూ మేఘా ఆకాష్ ఒక ఇంటర్వ్యూలో ప్రకటించింది. అలాగే అందాల ఆరబోత విషయంలోనూ పెళ్లికి ముందు ఎలా అయితే ఉందో ఇప్పుడూ అదే తరహాలో వ్యవహరిస్తాను అంటూ ప్రకటించింది.

# పుష్ప 2కి భయపడటం లేదు - సిద్దార్థ్



ఒకప్పుడు టాలీవుడ్ లో లవర్ బాయ్ ఇమేజ్ తో మంచి క్రేజ్ సొంతం చేసుకున్న హీరో సిద్ధార్థ్ గత కొన్నేళ్ల నుంచి మాతృభాష తమిళంలోనే ఎక్కువ మూవీస్ చేస్తున్నారు. అయితే సిద్ధార్థ్ చేసిన ప్రతి తమిళ్ మూవీ తెలుగులో కూడా డబ్ అయ్యి రిలీజ్ అవుతోంది. ఇప్పటి వరకు అలా వచ్చిన వాటిలో ఏది తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేదు. డిఫరెంట్ కథలతో ప్రయాణం చేస్తున్న సాలిడ్ సక్సెస్ ని అందుకోలేకపోతున్నాడు. సిద్ధార్థ్ చివరిగా 'భారతీయుడు 2' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. ఈ సినిమా ఫలితం ఏంటనేది అందరికి తెలిసిందే. ఇదిలా ఉంటే తమిళంలో సిద్ధార్థ్, ఆషికా రంగనాథ్ జోడిగా సిద్ధమైన 'మిస్ యు' మూవీ అదే టైటిల్ తో తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. ప్రేమకథా చిత్రంగా ఎన్ రాజశేఖర్ దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. నవంబర్ 29న ఈ సినిమా థియేటర్స్ లోకి వస్తోంది. ఇదిలా ఉంటే మూవీ ట్రైలర్ రిలీజ్ సందర్భంగా ఏర్పాటు చేసి మీడియా మీట్ లో సిద్ధార్థ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మీ సినిమా రిలీజ్ అయిన వారం తర్వాత 'పుష్ప 2' థియేటర్స్ లోకి వస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వస్తోన్న ఆ సినిమాతో మీ చిత్రానికి ఇబ్బంది అవుతుందని అనుకుంటున్నారా అని ఓ జర్నలిస్ట్ అడిగారు. దానికి సిద్ధార్థ్ మాట్లాడుతూ నా కంట్రోల్ లో ఉన్నదాని గురించి నేను ఏమైనా మాట్లాడగలను. నా కంట్రోల్ లో లేని వాటి గురించి నేను మాట్లాడకూడదు. అలాగే ప్రతి సినిమా కూడా పెద్ద సినిమానే. ఒక బడ్జెట్ బట్టి సినిమాని పెద్ద చిన్న అని కేలిక్యులేట్ చేయకూడదు. ఈ సినిమా 7 రోజుల తర్వాత కూడా సెకండ్ వీక్ లో కొనసాగాలంటే చాలా విషయాలు జరగాలి. అందులో ముఖ్యంగా నా సినిమా బాగుండాలి. ఆడియన్స్ కి నచ్చాలి. అది జరిగితే తరువాత వచ్చే సినిమా గురించి వాళ్ళు ఆలోచించాలి. భయపడాలి. నాకు ఇక్కడ ప్రాబ్లెమ్ లేదు. నా సినిమా బాగుంటే కచ్చితంగా థియేటర్స్ లో ఉంటుంది. ఒక మంచి సినిమాని ఎవరు కూడా థియేటర్స్ లోంచి తీయలేరు. ఈ టైం పీరియడ్ లో అలాంటిది అస్సలు జరగదు. ఎందుకంటే ఇప్పుడు అందరూ అన్ని చూస్తున్నారు. 2006-07 లో అయితే అలాంటిది చేయొచ్చు. అప్పుడు సోషల్ మీడియా అవగాహన అంతగా లేదు కాబట్టి. ఇప్పుడు ప్రతి ఒక్కరు ఏం జరుగుతుందనేది చూస్తున్నారు. మంచి సినిమాని ఎవరు థియేటర్స్ లోంచి తీయలేరని సిద్ధార్థ్ చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.